వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

మూడో రోజు కొనసాగుతున్న ప్రకాశం బ్యారేజీ వద్ద పడవల తొలగింపు ప్రక్రియ

విజయవాడ: , సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి) ప్రకాశం బ్యారేజీ వద్ద పడవల తొలగింపు ప్రక్రియ వరుసగా మూడోరోజు ముమ్మరంగా కొనసాగుతోంది. గేట్ల వద్ద చిక్కుకున్న 4 భారీ పడవలను బయటకు తీసేందుకు రంగంలోకి దిగిన నిపుణుల బృందం తీవ్రంగా శ్రమిస్తోంది. కాకినాడ నుంచి వచ్చిన 14 మంది నిపుణుల బృందం నేతృత్వంలో భారీ బోట్లు బయటకు లాగేందుకు ఏర్పాట్లు చేసింది. ఒక్కొక్కటి 50 టన్నులకు పైగా బరువులాగే 7 శక్తిమంతమైన పడవలతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. చిక్కుకున్న పడవలకు గొలుసులను కట్టి బయటకు లాగనున్నారు. ఇప్పటికే విశాఖకు చెందిన డైవింగ్ టీంతో ఒక బోటును రెండుగా ముక్కలు చేశారు. రెండుగా కోసిన ఈ బోటును తొలుత బయటకు లాగేందుకు ఏర్పాట్లు చేశారు.

సంపుటి : 23 | సంచిక : 176 ది. 14-09-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల: రూ. 1/-

వరద బాధితులకు పరిహారంపై శాస్త్రీయంగా

అంచనాలు వేయండి-సి.ఏం

ఎన్యుమరేషన్ పై మంత్రులు, అధికారులతో సిఎం చంద్ర బాబు రివ్యూ



అమరావతి:సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)భారీ వర్షాలు, వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఇప్పటికే మొదలైన నష్టం వివరాల సేకరణ ప్రక్రియపై సిఎం చంద్రబాబు రివ్యూ చేశారు. సచివాలయంలో మంత్రులు, అధికారులతో సమీక్ష చేసిన ముఖ్యమంత్రి.....ప్రతి బాధితుడికి ప్రభుత్వం సాయం అందేలా చూడాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎన్యుమరేషన్ పక్కాగా జరగాలని...నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సాయం చేరాలని అన్నారు. సహాయ చర్యలపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని..పరిహారం విషయంలో శాస్త్రీయంగా ఆలోచన చేసి జాబితా రూపొందించాలని సిఎం అన్నారు. నష్టం అంచనాలు పూర్తి చేస్తే....17వ తేదీ బాధితులకు సాయం అందిద్దామని సిఎం పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ జరుపుతున్న విధానాన్ని, వివరాలను ముఖ్యమంత్రి కి అధికారులు వివరించారు. ఇల్లు పూర్తిగా మునిగి ఆస్తినష్టం జరిగిన వారితో పాటు..మొదటి ఫ్లోర్ లో ఉన్నవారికి సైతం సాయం ప్రకటించాలని ప్రభుత్వం యోచిస్తోంది. వరద కారణంగా ఇంట్లో వస్తువులు అన్నీ పాడైపోయిన మొదటి అంతస్తువారికి ఒక మొత్తం, రెండో ఫ్లోర్ నుంచి ఆ పైన ఉన్నవాళ్లకి కొంత మొత్తం ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అలాగే దెబ్బతిన్న ద్విచక్రవాహనాలకు కూడా పరిహారం ఇచ్చే ఆలోచన చేస్తున్నారు. పూర్తిగా ఇల్లు దెబ్బతిన్న వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొత్త ఇల్లు నిర్మించి ఇవ్వనున్నారు. ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత ఆర్థిక సాయం పై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోనుంది. వరదల కారణంగా రూ. 2,13,456 ఇళ్లు నీటమునిగినట్లు ప్రభుత్వం అంచానా వేస్తోంది. ఇందులో ఇప్పటి వరకు 84,505 ఇళ్లలో నష్టం అంచనా లెక్కలు పూర్తి అయ్యాయి. వేలాది ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు డ్యామేజ్ అయ్యాయి. 2,14,698 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. వీటికి కూడా పరిహారం అందిచనున్నారు. ఎన్యుమరేషన్ లో రీ వెరిఫికేషన్ జరిపి ప్రతి బాధితుడికి జరిగిన నష్టాన్ని సేకరిస్తున్నామని అధికారులు సిఎంకు వివరించారు. ఈ సమీక్షలో మంత్రులు వంగలపూడి అనిత, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, పి. నారాయణ, నాదెండ్ల మనోహర్ తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

అందరినీ ఇంటికి చేరుస్తాం

కేదార్‌నాథ్‌లో చిక్కిన భక్తులకు లోకేష్ హామీ

అమరావతి సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి):. కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న తెలుగు యాత్రికులను సురక్షితంగా తీసుకువస్తామని మంత్రి నారా లోకేష్? హామీ ఇచ్చారు. ఎవరూ భయపడవద్దని.. నేనున్నానని అభయం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతున్నామని ఈ లోగా వారికి ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉత్తరాఖండ్ ప్రభుత్వ సహకారాన్ని కోరామని అన్నారు. భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌లో నలుగురు ఏపీ, తెలంగాణ యాత్రికులు చిక్కుకున్నారు. ఈ నెల 11 నుంచి అక్కడే నిలిచిపోయారు.ఏపీ, తెలంగాణ నుంచి సదరన్ ట్రావెల్స్ ద్వారా 18 మంది కేదార్ నాథ్ వెళ్లారు. కేదార్‌నాథ్ దర్శనం తర్వాత వీరిలో 14 మంది తిరుగు పయనం అమయ్యారు. విజయనగరానికి చెందిన శ్రీనివాసరావు, హేమలత, సుధాకర్ కేదార్‌నాథ్‌లోనే చిక్కుకుపోయారు.

భాదితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది..

- భాదితులకు ఇంటివద్దే ప్రభుత్వ సహాయం..
- 21 వార్డులో భాదితులకు నిత్యావసర సరుకులు బట్టలు పంపిణీ చేసిన మంత్రి కొలుసు పార్థ సారధి

విజయవాడ,సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి):.ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనప్పుడు ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని,ముఖ్యమంత్రి అపారమైన అనుభవం,ముందు చూపుతో ఇటీవల వరదల నుంచి పెద్ద ఎత్తున ప్రాణ నష్టం,ఆస్థి నష్టం కలగ కుండా కాపాడ గలిగారాని రాష్ట్ర గృహ నిర్మాణం,సమాచార,పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు.పార్థసారధి అన్నారు. శుక్రవారం విజయవాడ లోని కృష్ణ లంక 21వార్డులోని అర్చ్ రోడ్ లో ఇటీవల సంభవించిన వరదలలో నష్ట పోయిన భాదితులకు విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసన సభ్యుడు గద్దే.రామ్మోహనరావు తో కలిసి సుంకొల్లు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పంపించిన నిత్యావసర సరుకులు,బట్టలు,దుప్పట్లు పంపిణీ చేసేరు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నష్ట పోయిన ప్రతీ భాదితుడికి ప్రభుత్వ పరంగా సహాయం అందుతుందని,ఇప్పటికే నష్టం అంచనా వేయడం పై బృందాలు పనిచేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు.అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏమి చేయని గత ప్రభుత్వ పెద్దలు ఇప్పుడు అనవసరంగా ప్రభుత్వం పై బురద జల్లుతూ బురద రాజకీయం చేస్తున్నారని మంత్రి విమర్శించారు.గత ఐదు సంవత్సరాలు కుట్ర రాజకీయాలు చేసి ఇప్పుడు తిరిగి అవే కుట్రలు చేసి ప్రజలు ప్రాణాలు తో ఆడుకోవడం దారుణమని మంత్రి అన్నారు.ప్రతీ వరద భాధితుడికి వారి ఇంటి వద్దే వరద సహాయం అంద చేయడం జరుగుతందని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయుకులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవడం అభినందనీయం

– జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

విజయవాడ సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)ఉద్యోగ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ వది రోజులపాటు ముంపు బాధితులకు నిరంతరం సేవలు అందించడంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది సమగ్రమయ్యారని.. అదేవిధంగా ఆ శాఖకు చెందిన విశ్రాంత ఉద్యోగులు కూడా ముంపు బాధితులకు చేయూతనివ్వడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అన్నారు. ఇటీవల భారీ వర్షాలు, వరదల కారణంగా ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలకు మహిళా, శిశు సంక్షేమ శాఖ విశ్రాంత అధికారుల సహకారంతో సమకూర్చిన నూతన వస్త్రాల కిట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆమె కార్యాలయంలో అందజేశారు. అదేవిధంగా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా చేతుల మీదుగా కూడా వస్త్రాల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ వరద ముంపు బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వపరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సహకారానికి తోడు స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగ సంఘాలు, వ్యాపారవేత్తలు తదితరులు ప్రజలను ఆదుకునేందుకు ముందుకొస్తున్నారన్నారు. వరద ముంపునకు గురైన నాటినుండి ఇప్పటివరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు బాధితులకు సేవలందించడంలో నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఇదేవిధంగా ఆ శాఖ విశ్రాంత అధికారులు, ఉద్యోగులు ముందుకొచ్చి బాధితులకు తమ వంతు సహకారాన్ని అందించడం ప్రశంసనీయమని కలెక్టర్ అన్నారు. ఇదే స్ఫూర్తితో పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేంతవరకు బాధితులకు సహాయం చేసేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు.మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జి.ఉమాదేవి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు అందించిన సహకారంతో బాధితులకు ఒక్కో చీర, దుప్పటి, లుంగీ, టవల్, నైట్ డ్రెస్, శానిటరీ న్యాప్కిన్స్ లతో కూడిన రూ. లక్ష విలువైన కిట్లను 500 కుటుంబాలకు పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. వాంబే కాలనీ, అంబాపురంలో కిట్లు అందిస్తున్నట్లు తెలిపారు. విశ్రాంత ఉద్యోగులు ఆర్. సూయజ్, కె.సుహాసినీ దేవి, ఆర్. ఎల్. అన్నపూర్ణాదేవి, కె.కృష్ణకుమారి, సీడీపీవోలు జి. మంగమ్మ, పి.నాగమణి, ఏసీడీపీవో జ్యోత్స్న, అంగన్వాడి సూపర్వైజర్లు పాల్గొన్నారు.

ముంబయి నటి జత్వాని కేసులో కీలక మలుపు

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ముంబయి నటి కాదంబరి జత్వాని

ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి):- ఇటీవల రాష్ట్రంలో సంచలనం కలిగించిన ముంబయి సినీనటి కాదంబరి జత్వాని కేసు కీలక మలుపు

తిరిగింది. శుక్రవారం బాధితురాలు జత్వాని తల్లిదండ్రులు, మరియు న్యాయవాదులతో కలిసి ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనను ఇబ్రహీంపట్నంలో కొంతమంది పోలీసు అధికారులు వేధింపులకు గురి చేసినట్లు సీఐ చంద్రశేఖర్ కు లిఖితపూర్వక ఫిర్యాదు అందజేసింది.ఇప్పటికే కాదంబరి కేసు హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే! గత ప్రభుత్వ పెద్దల ప్రమేయంతో జత్వానిని వేధించి కేసు నమోదు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన ముగ్గురు ఐపీఎస్ అధికారుల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. దీనిపై ఇంతకుముందే పోలీసు కమిషనర్ రాజశేఖర్ బాబుకు జత్వాని ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు అధికారిగా ఏసీపీ ప్రవంతి రాయ్ ను నియమించారు. ఈ కేసును పోలీసులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో ముగ్గురు ఐపీఎస్ అధికారుల పాత్ర ఉండటంతో దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారులకు సవాల్ గా మారింది. ఈ కేసులో ఇబ్రహీంపట్నం పోలీసుల పాత్రపై కూడా దర్యాప్తు జరగనున్నట్లు తెలిసింది. త్వరలోనే ఈ కేసులో జత్వానిని వేధింపులకు గురిచేసిన ఐపీఎస్ అధికారులపై వేటు పడే అవకాశం ఉంది.

బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల దుస్తులు పంపిణీ

విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి చేతుల మీదుగా పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ విజయవాడ, గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాలు, వరదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.గత పదిరోజులుగా విజయవాడలో ఎక్కువ భాగం ముంపులోనే ఉంది.ఇప్పటికే కొంత నీరు నివాసాల మధ్యలోనే ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు.సీఎం చంద్ర బాబు కలెక్టర్ ఆఫీస్ లోనే ఉంటూ.. పర్యవేక్షణ చేస్తూ తీసుకున్న చర్యలు ఆదర్శనీయమన్నారు.

ఈ వరదల నుంచి ప్రజలను గట్టెక్కించేందుకు ప్రభుత్వ అధికారులు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు అందరూ బాగా పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మీడియా ఇంఛార్జ్ పాతూరి నాగభూషణం,బిజెపి రాష్ట్ర నాయకులు భాస్కర్,బిజెపి ఎన్టీఆర్ జిల్లా ఇంఛార్జ్ ముప్పల సుబ్బయ్య,బిజెపి ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కోలపల్లి గణేష్,భోగవల్లి శ్రీధర్,మాదాల రమేష్,బిజెపి ఎన్టీఆర్ జిల్లా మహిళా నాయకులు యర్రసునితా,బొమ్మదేవర రత్న కుమారి,శాంతి,చిగురుపాటి లక్ష్మి,బిజెపి మైలవరం నియోజకవర్గం కన్వినర్ నూతలపాటి బాలకోటేశ్వరరావు,బిజెపి జిల్లా కోశాధికారి అవ్వారు బుల్లబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. 8మంది మృతి

బంగారుపాళ్యం: సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)చిత్తూరు జిల్లాలో శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బంగారుపాళ్యం మండలం మొగలి కనుమరహదారిలో బస్సు, రెండు లారీలు ఢీ కొన్న ఘటనలో ఎనిమిది మంది ఘటనా స్థలంలోనే మృతి చెందారు. మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. చిత్తూరు వైపు నుంచి పలమనేరు వెళుతున్న ఆర్టీసీ బస్సును పలమనేరు వైపు నుంచి ఐరన్ లోడుతో వస్తున్న లారీ ఢీ కొట్టడంతో ఈ దుర్ఘటన చేసుకుంది. కనుమ రహదారిలో మితిమీరిన వేగంతో వస్తున్న లారీ అదుపు తప్పి పక్క రోడ్డులో ఎదురుగా వస్తున్న బస్సు పైకి దూసుకెళ్లింది. ఘటనలో ఆర్టీసీ డ్రైవర్? తో పాటు ఎనిమిది మంది మృత్యువాత పడ్డారు. మరో 30 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను పలమనేరు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు.

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి: సీఎం చంద్రబాబు

మొగలి కనుమదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆరా తీసిన సీఎం.. సహాయక చర్యలు, బాధితులకు అందుతున్న వైద్య సాయంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు

ఎమ్మార్వో కార్యాలయానికి తప్పని వరద ముప్పు

తడిసిపోయిన విలువైన రికార్డులు, కంప్యూటర్లు, ఫర్నిచర్

శిథిలావస్థలో కార్యాలయం

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి):– ఇటీవల కురిసిన భారీ వర్షాలకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముంపునకు గురైంది. వరద ప్రవాహం కార్యాలయాన్ని ముంచెత్తింది. మూడు అడుగుల ఎత్తులో నీరు నిలిచిపోయి ఫర్నిచర్ తేలియాడింది. విలువైన రికార్డులు, కంప్యూటర్లు తడిసిపోయాయి. దస్త్రాలు వరద నీటిలో కొట్టుకుపోయాయి. పెద్ద ఎత్తున బురద పేరుకుపోయింది. బీరువాలు, టేబుల్ డెస్క్ ల్లో సైతం బురద పేరుకుపోయింది. రికార్డులు, ఫైళ్లు బురదలో కూరుకుపోయాయి. ఈ క్రమంలోనే రెవెన్యూ ఇన్ స్పెక్టర్, డిప్యూటీ తహసీల్దార్ గదుల్లోకి పాములు కూడా ప్రవేశించాయి. దీంతో సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. కార్యాలయాన్ని శుభ్రం చేసుకునేందుకు సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఈ గది తలుపులు తెరిస్తే రికార్డులు ఎలా ఉంటాయో ఊహించలేమంటున్నారు. వికసిత్ భారత్ కోసం అన్ని కార్యాలయాల నుంచి వచ్చిన డేటా ప్రకారం తయారు చేసిన రికార్డులు తడిసిపోయి పనికిరాకుండా పోయాయంటున్నారు.

శిథిలావస్థలో కార్యాలయం

ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. శ్లాబు పెచ్చులు ఊడి కిందపడుతున్నాయి. గోడలు వర్షం నీటి చెమ్మతో కనిపిస్తున్నాయి. ఇనుప బుకిటికీలు తుప్పు పట్టి రాలిపోతున్నాయి. ఈ కిటికీలకు కనీసం తలుపులు కూడా లేవు. దీంతో రాత్రి సమయాల్లో కిటికీల్లో



నుంచి విష పురుగులు, కీటకాలు, పాములు కార్యాలయంలోకి చేరుతున్నాయి. గతంలో కార్యాలయం దీనస్థితిపై పత్రికల్లో కథనాలు ప్రచురించినా అధికారుల్లో స్పందన లేకుండా పోయింది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తహసీల్దార్ కార్యాలయం నూతన భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని పలువురు కోరుతున్నారు.

వాసవి మార్కెట్ గణపయ్య చాలా కాస్టీ

■ 2.70 కోట్ల రూపాయలతో వాసవి మార్కెట్ వినాయకుడి అలంకరణ.. భారీ అన్న ప్రసాద వితరణ ■ పదివేల మందికి అన్న ప్రసాదం అందించిన గాంధీ సెంటర్ గణేష్ ఉత్సవ కమిటీ

నందిగామ సెప్టెంబర్ 13 (వార్త ప్రభ): -భారీ కాయుడిగా దర్శనమిచ్చే లంబోదరుడు శుక్రవారం వాసవి మార్కెట్లో ఖరీదైన గణపతిగా భక్తులకు దర్శనమిచ్చారు. గత 42 సంవత్సరాలుగా నందిగామ వాసవి మార్కెట్లో గణపతి ఉత్సవాలు జరుగుతున్న విషయం పాఠకులకు తెలిసినదే. వాసవి మార్కెట్లో కొలువైన వినాయకుడికి మార్కెట్ వ్యాపారస్తులు 2.70కోట్ల విలువ గల 500, రూపాయలు వంద రూపాయలు, యాభై రూపాయలు నోట్లతో భారీగా అలంకరించారు. విశేషంగా ఆకర్షిస్తున్న వాసవి మార్కెట్ గణపయ్యను పట్టణంలోని భక్తులు,ప్రజలు కుల మతాలకు అతీతంగా సందర్శించి తన్మయత్వం చెందుతున్నారు. వాసవి మార్కెట్ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు ప్రతి రోజు తీర్థప్రసాదాలు అందించడమే కాకుండా పదివేల మందికి భారీ అన్న ప్రసాద వితరణ గావించారు. అదేవిధంగా గాంధీ సెంటర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పగలు దాదాపుగా పదివేల మందికి భారీ అన్న ప్రసాదాన్ని అందచేశారు.

వరదభాధితులకు నందిగామ కమ్మ సంఘం 2లక్షల విరాళం

నందిగామ సెప్టెంబర్ 13 (వార్త ప్రభ):- మైలవరం శాసన సభ్యులు,నందిగామ కమ్మ సంఘం గౌరవ అధ్యక్షులు వసంత కృష్ణ ప్రసాద్ సూచన మేరకు ఆ సంఘం తరపున ఇటీవల సంభవించిన వరద బాధితుల సహాయార్థం రెండులక్షల రూపాయలను స్థానిక శాసన సభ్యులు తంగిరాల సౌమ్యని కలిసి కమ్మ సంఘం కమిటీ సభ్యులు శుక్రవారం అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ గతంలో ఎన్నడూ కనివిని ఎరుగని రీతిలో వరదలు ముంచేస్తాయని ఆవేదన వ్యక్తపరిచారు. వరద బాధితులకు సహాయ సహకారాలను అందించిన నందిగామ సంఘ సభ్యులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘ సభ్యులు కామసాని సత్యవతి, డాక్టర్ వాసిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్, వాసిరెడ్డి శ్రీరామకృష్ణ ప్రసాద్, పాలేటి సతీష్,ఉప్పుటూరి వాసుదేవరావు అందజేశారు.

తండ్రిని మించిన తనయురాలు

విస్సన్నపేట సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి):వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మారుమూల ప్రాంతాలలో ఉన్న వరద బాధిత కుటుంబాలకు సైతం ఆహార పొట్లాలు క్లబ్ కోశాధికారిగా తండ్రి గంగిశెట్టి మధు సేవలందిస్తే ఆయన కూతురు ప్రశాంతి అంతకుమించి అన్న చందంగా విద్యార్థి దశలోనే సేవే లక్ష్యంగా అడుగు వేయటం సర్వత్ర ఆశ్చర్యపరుస్తోంది. శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థలందు ఆరవ తరగతి చదువుతున్న తన కుమార్తె వరదల వలన ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను టీవీలో చూసి బాధపడిందని అదే సమయంలో తమ విద్యా సంస్థ ద్వారా వరద బాధితుల సహాయార్థం చేయూత అన్న ప్రకటన రావడంతో తన వంతు ఆర్థిక చేయూత అందించేందుకు తన కిడ్డీ బ్యాంకు నుండి కొంత సొమ్ము మేము ఇచ్చిన సొమ్ము ఇంకొంత పరిసర ప్రాంత కుటుంబాల నుండి మరికొంత సొమ్ము అడిగి మొత్తం 1500 రూపాయలు ఇప్పటికీ సేకరించినట్లు మధు దంపతులు మీడియా సమావేశం తెలియజేశారు.

పుట్టగుంట బుడమేరు పరివాహక ప్రాంతాలను పరిశీలించిన డిఎల్‌పివో

గుడివాడ **సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)**:: పుట్టగుంట బుడమేరు పరివాహక ప్రాంతాలను గుడివాడ పంచాయతీ డివిజనల్ అధికారిణి (డిఎల్‌పివో) జి. సంపత్ కూమారి పరిశీలించారు. శుక్రవారం నందివాడ మండలం లోని పుట్టగుంట బుడమేరు ఉధృతివల్ల నష్టపోయిన గ్రామాలను సిబ్బందితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ నందివాడ మండలంలో సుమారు 13 గ్రామాలు బుడమేరు వల్ల మునిగిపోవడం జరిగిందన్నారు.

In the Court of Hon'ble VII Additional District And Sessions Judge (FTC) At Vijayawada
M.V.O.P. No. 106/2024
Between :-
Cheruvu Sujatha ... Petitioner
And
1. Mohammad Hussain Babu, (Driver -Cum- Owner of Auto Bearing No. AP 39U 4475)
2. M/s. Tata AIG General Insurance Co. Ltd., Rep. by its Regional Manager (Insurer of Auto Bearing No. AP 39U 4475)
... Respondents

To
1st Respondent :
Mohammad Hussain Babu,
S/o. Umar Ali Md., Age : 28 Years,
R/o. Dr.No. 9-15, Main Road,
Sunnampadu Village,
G.Konduru Mandal,
N.T.R. Dt. - 521229.

పై నెంబరు M.V.O.P. కేసులో పిటీషనరు 1, 2వ రెస్పాండెంట్లపై నష్టపరిహారం కోరుతూ పిటీషన్ దాఖలు చేసి యున్నారు. సదరు పిటీషన్‌లో 1వ రెస్పాండెంటుకు కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందు వలన 1వ రెస్పాండెంటు హాజరు నిమిత్తం కోర్టు వారు ది. 26-09-2024నకు వాయిదా వేసి యున్నారు. కావున ఆ రోజు ఉదయం గం. 10-30 ని.లకు మీరు ప్రత్యక్షంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు కావలెను. అట్లు హాజరు కానిచో సదరు కేసు మీ పరోక్షమందు తీర్మానించెదరని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 26-09-2024

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

P. Kondala Rao
Advocate
Flat No. 201, Kaveri Block,
Ammapada Apartment,
Bhavanipuram, Vijayawada-12.
Mobile No. 94907544422.
Dt. 13-09-2024

బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

విస్సన్నపేట సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి):భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక మండలంలో ప్రముక్ ఉప్పులూరి గోపాలకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాలతో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరు శ్రీరామ్ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు సుజనా చౌదరి సూచనలతో సత్తుపల్లి రోడ్డులో డాక్టర్ జి వీరభద్రరావు భవన ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పోలే శాంతి, తిరువూరు నియోజకవర్గ కన్వీనర్ పెనుగొండ రామచంద్రరావు, మండల ప్రముఖ్ గంగిశెట్టి మధు, సహ ప్రముఖులు తాళ్ల వెంకట శ్రీనివాసరావు, బిజెపి మండల నాయకులు గ్రంధి వెంకటేశ్వరరావు, పిల్లి యలమందరావు, మండల బిజెపి అధ్యక్షురాలు తోకల సుమ శంకర్, అబ్బినేని బాబు, తోకల శంకర్, మేడ కమలాకర్, పులపాక బాబు, సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అనురాగ్ లో ఘనంగా ఓనం వేడుకలు

హైదరాబాద్, సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)నేడు యెల్లారెడ్డి గూడలో కల "అనురాగ్" దివ్యాంగుల పాఠశాలలో మళయాళీయుల పండుగ ఐన ఓనం ను ఎంతో ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకొన్నారు. శ్రీమతి సుహా థామస్, సౌత్ ఇండియన్ బ్యాంకు మేనేజర్ , డా. ఏ. స్. రావు నగర్ బ్రాంచ్, శ్రీ ఎం .వానుదేవన్ , (విశ్రాంత డైరెక్టర్ ఎన్.సి.టి.ఈ).,మరియు రామచంద్రన్ నాయర్ (తరవాడు ప్రెసిడెంట్) లు ముఖ్య అతిథులుగా విచ్చేసారు. ఉదయం 11. 00 గ. లకు శ్రీమతి సుహా థామస్, విచ్చేసిన అతిథులకు ప్రత్యేక అవసరాల పిల్లలు పుష్ప గుచ్చాలను అందించి స్వాగతం పలికారు .శ్రీమతి బిందు మరియు డాక్టర్ మణికంఠ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమమును ప్రారంభించారు.కుమారి శృతి ప్రార్థన గీతముతో కార్యక్రమము ను ఆరంభించారు.ఈ సందర్భముగా ప్రసన్న టీచర్ ఓనం ప్రాముఖ్యత మరియు విశిష్టతను గురించి వివరించారు. తరువాత రమ టీచర్ అందరికి శుభాకాంక్షలు తెలిపి అనురాగ్ సంస్థ స్థాపన మరియు పలు సేవ కార్యక్రమాల గురించి వివరించారు. శ్రీమతి సుహా థామస్ (సౌత్ ఇండియన్ బ్యాంకు మేనేజర్, డా. ఏ. స్. రావు నగర్ బ్రాంచ్) మాట్లాడుతూ అనురాగ్ ఓనం సెలెబ్రేషన్స్ లో పాల్గొనడం ఆనందముగా ఉన్నదని తెలిపి అందరికి ముందుగా ఓనం శుభాకాంక్షలు తెలిపారు . డా. రామ్ మాట్లాడుతూ సౌత్ ఇండియన్ బ్యాంకు తో గత కొన్ని సంవత్సరములనుండి అనురాగ్ కు అనుబంధము వున్నదని ఈ సందర్భముగా గుర్తుచేశారు మరియు వారు అనురాగ్ లో జరుపుకొను చున్న అన్ని వేడుకలలో పాలు పంచుకొంటారని తెలియ చేసారు . మా ప్రత్యేక అవసరాలు కల పిల్లలు విసు, ఓనం, దీపావళి మరియు క్రిస్మస్ పండుగలు జరుపుకోవడానికి ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తారని తెలియ చేసారు. సాంస్కృతిక కార్యక్రమములో భాగంగా ప్రత్యేక అవసరాల పిల్లలు ప్రదర్శించిన స్కిట్, గ్రూప్ డాన్స్ లు అందరిని ముగ్దుల్ని చేసాయి. తదుపరి అనురాగ్ టీచర్స్ మరియు సిబ్బంది ఓనంసందర్భముగా నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు.తదుపరి ప్రత్యేక అవసరాల పిల్లలు చే ప్రదర్శించిన, వామన, బలి చక్రవర్తి మరియు వివిధ ఓనం ఫాన్సీ డ్రెస్ వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భముగా, ముఖ్య అతిథులను మరియు శ్రేయోభిలాషులు అయిన శ్రీమతి సుహా థామస్, శ్రీమతిఅండ్ శ్రీ. యమ్. వాసుదేవన్ నాయర్, శ్రీమతి అండ్ శ్రీ. మాణిక్య ప్రభు, శ్రీ రామచంద్రన్ నాయర్,శ్రీ నతీష్ నంబియార్, శ్రీమతి అండ్ శ్రీ రంగ స్వామి యాదవ్.,శ్రీమతి అండ్ శ్రీ. శంకరం నాయర్, ఉమాదేవి పిళ్ళై లను డా. రామ్ మరియు బిందు లు పుష్పగుచ్ఛము ఇచ్చి శాలువాతో సత్కరించారు.మధ్యాహ్నము 1.00 గ. లకు ప్రత్యేక ఓనం మెనూ తో తయారు చేసిన ప్రత్యేక ఓనం సద్యను అందించారు. ఈ కార్యక్రమములో శ్రీమతి. లత, శ్రీమతి కృష్ణ

కుమారి రాజేంద్రన్, శ్రీమతి అండ్ శ్రీ. పద్మజ శ్రీనివాస్, విద్యార్థులు, తల్లి దండ్రులు, సిబ్బంది, స్నేహితులు, శ్రేయోభిలాషులు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్య క్రమానికి సౌత్ ఇండియన్ బ్యాంకు వారు సహాయ సహకారములు అందించారు.

ఔత్సాహిక వైద్యులకు ఎంతో ఉపయోగం

ఘనంగా సర్జన్ల కాన్ఫరెన్స్ ప్రారంభం

కాకినాడ, సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి) ఔత్సాహిక వైద్యులతో పాటు శస్త్ర చికిత్సల విభాగంలో అనుభవం ఉన్న వైద్యులకు ఎంతో విధంగా ఈ కాన్ఫరెన్స్ ఉపయోగపడుతుందని పలువురు సీనియర్ వైద్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. శుక్రవారం కాకినాడలోని రంగరాయ మెడికల్ ఆడిటోరియంలో 47వ రాష్ట్ర అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర చాప్టర్ (ఏపీఏఎస్ఐసిఓఎన్) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రస్థాయిలో శస్త్ర చికిత్స నిర్వహించే వైద్యులతో పాటు ఇతర దేశాల్లో ఉండే వైద్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీఏఎస్ఐఓఎన్ రాష్ట్ర చాప్టర్ చైర్మన్ డాక్టర్ కె శివశంకరరావు మాట్లాడుతూ ఈ సమావేశం మూడు రోజులు పాటు నిర్వహిస్తామని ఈ సమావేశంలో నూతనంగా వైద్య రంగంలో జరిగే అనుభవాలను కొత్త పాత డాక్టర్లు కలిసి తెలుసుకునేందుకు ఎంతో వీలుగా ఉంటుందన్నారు. అలాగే ఈ సమావేశానికి దేశ విదేశాల్లో స్థిరపడిన ప్రముఖుల హాజరయ్యారని వారు చెప్పిన అనుభవాలు నూతనంగా స్వస్థత సర్జనులకు ఎంతో ఉపయోగ ఉంటుందన్నారు. అలాగే మాధ్యమాల ద్వారా శస్త్ర చికిత్స వైద్యులు తమ ప్రతిభ నిరూపించి వాటిని చూపించే అవకాశం కూడా ఉందన్నారు. అందువల్ల ఈ కాన్ఫరెన్స్ కొత్త, పాత, నవతర వైద్యులకు ఎంతో చుకునే విధానం వల్ల మేలు జరుగుతుందని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో చాప్టర్ రాష్ట్ర కార్యదర్శి పి ఫణి కుమార్ రెడ్డి, డాక్టర్ సూరపనేని సుష్మ, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి విశ్రాంత పర్యవేక్షకుడు ఏఎస్ కామేశ్వరరావు వివిధ ప్రాంతాలకు చెందిన వైద్యులు హాజరయ్యారు. అలాగే వివిధ మెడికల్ కంపెనీలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్జికల్, మెడికల్స్ పరికరాల సముదాయాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

సగర జాతి కోసం అహర్నిశలు శ్రమించిన గిన్నె భీమయ్య సగర సేవలు మరువలేనివి

గిన్నె భీమయ్య సగర స్మారకార్థం యాదాద్రిలో నిర్మాణంలో ఉన్న అన్నదాన సత్రంలో చిరస్థాయిగా ఉండే వ్యవస్థను ఏర్పాటు చేస్తాం– తెలంగాణ రాష్ట్ర సగర సంగం నాయకులు హామీ

కూకట్ వల్లి,సెప్టెంబర్13 (వార్తాప్రభ):సగర జాతికి కీర్తిశేషులు గిన్నె భీమయ్య సగర చేసిన సేవలు మరువలేనివని నగర సంగం రాష్ట్ర నాయకులు అభిప్రాయపడ్డారు. జగద్గిరిగుట్ట సగర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వెంకటేశ్వర నగర్ కాలనీలో ఉన్న సగర సంఘం కార్యాలయంలో ఇటీవల అకాల మరణం చెందిన గిన్నె భీమయ్య సగర సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సంతాప సభలో హాజరైన సగర సంఘం రాష్ట్ర నాయకులు, సగర భగీరథ ఆత్మ గౌరవ భవన వెల్ఫేర్ ట్రస్ట్, యాదాద్రి సగర ఉప్పర అన్నదాన సత్ర సంఘం నాయకులు పాల్గొని భీమయ్య సగర గురించి స్మరించుకున్నారు. మూడు దశాబ్దాలుగా సగర కులానికి అనేక హోదాలలో సేవలందించిన గిన్నె భీమయ్యసగర లేని లోటు సగరులకు తీరనిదని అన్నారు. జగద్గిరిగుట్ట సగర సంఘం వ్యవస్థాపకుల్లో ఒకరైన గిన్నె భీమయ్యసగర ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోశాధికారిగా శ్రీశైల అన్నదాన సత్రం అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రాంతంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రిలో సగర ఉప్పర అన్నదాన సత్ర నిర్మాణానికి సంకల్పించి వ్యవస్థాపక అధ్యక్షులుగా చేసిన కృషి యావత్తు సగర జాతి మరువలేనిదని అన్నారు. గిన్నె భీమయ్య సగర సగర కులానికి చేసిన సేవలు నేడు సగరకుల నాయకులకు ఆదర్శమని కొనియాడారు. భీమయ్య సగర ఆశయ సాధన కోసం భవిష్యత్తులో సగర కులాన్ని సంఘటిత పరిచి ఉన్నత శిఖరాల వైపు తీసుకుపోయే ప్రయత్నం ప్రతి ఒక్కరు చేయాలని పిలుపునిచ్చారు. గిన్నె భీమయ్య సగర స్మారకార్థం యాదాద్రిలో నిర్మాణంలో ఉన్న అన్నదాన సత్రంలో చిరస్థాయిగా ఉండే వ్యవస్థను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర నాయకులు హామీ ఇచ్చారు. గొప్ప వ్యక్తిత్వంతో పాటు సంఘ సేవలో ముందున్న భీమయ్య సగర నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. జగద్గిరిగుట్ట సగర సంఘం ప్రధాన కార్యదర్శి ఆస్కాని శ్రీనివాస్ సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భీమయ్య సగర కుటుంబ సభ్యులతో పాటు సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర సంఘం గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, సగర ఆత్మగౌరవ భవన వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతి సగర, యాదాద్రి సగర ఉప్పర అన్నదాన సత్ర సంఘం అధ్యక్షులు కే పి రాములు సగర, రాష్ట్ర సగర సంఘం ముఖ్య సలహాదారులు ఆర్.బి ఆంజనేయులు సగర, గౌరవ సలహాదారులు రామ్ సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, యువజన సంఘం గ్రేటర్ అధ్యక్షులు సీతారాం సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక శ్రీనివాస్ సగర, సంయుక్త కార్యదర్శి సంగిశెట్టి గంగాధర్ సగర, జగద్గిరిగుట్ట సగర సంఘం అధ్యక్షులు కొండయ్య సగర, స్టీరింగ్ కమిటీ వైస్ చైర్మన్ ఎం రాములు సగర జగద్గిరిగుట్ట ప్రాంతీయ సగర సంగం మరియు మహిళా సంఘం యువజన సంఘం సర్వ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ

మల్కాజిగిరి సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి): ది సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటి, మల్కాజిగిరి శాఖ ఆధ్వర్యంలోపదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలో 95.1. పైబడి మార్కులు సాధించిన వారికి ప్రోత్సాహక బహుమతిగా ఒక్కొక్కరికి10,000 రూపాయలు, మెరిట్ సర్టిఫికేట్ ను సొసైటి మేనేజింగ్ డైరెక్టర్ కే. వీ సుబ్బయ్య చేతుల మీదుగా అందించారుఈ సమాణవేశానికి హాజరైన విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిందండ్రులు,ఖాతాదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఏ. వీరా స్వామి, వాకా సుధాకర్ రావు, బ్యాంకు మేనేజర్ యస్.ఎమ్. పీరాన్,సిబ్బంది ప్రియాంక, వినీష్, హర్ష వర్ధన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

యువతతోదేశ భవిష్యత్ నిర్దేశం: జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా

ఘనంగా ప్రారంభమైన యువజనోత్సవాలు

కాకినాడ సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి): యువతతో దేశ భవిష్యత్ నిర్దేశం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టరు రాహుల్ మీనా అన్నారు.శుక్రవారం జిల్లా యువజన సర్వీసుల శాఖ ,సెట్రాజ్ ఆధ్వర్యంలో నాగమల్లి తోట జంక్షన్ లో సత్కళా వాహినిలో నిర్వహించిన యువజనోత్సవాలను ఆయన ప్రారంభించారు.తొలుత స్వామి వివేకానందుడి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పలు కళాశాల లకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు అలపించిన భక్తి గేయాలు,జానపద నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.జిల్లా వ్యాప్తంగా 641 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు.అనంతరం సత్కళావాహినిలో బోధించే గదులను జెసి రాహుల్ మీనా సందర్శించారు.ఈ సందర్భంగా జెసి రాహుల్ మీనాను డా.కృష్ణమాచార్యులు దంపతులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సెట్రెజ్ సీ ఈ ఓ కే ఏస్ వీ కాశీ విశ్వనాథం,గౌతమ్, డాక్టర్ ఈ వీ కృష్ణమచార్యులు, జగన్నాథ రావు, కేసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ వీధి సంక్షేమ సంఘం వద్ద గల మండపం లో సరస్వతి పూజలు

కూకట్ వల్లి,సెప్టెంబర్13 (వార్తాప్రభ):రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన వినాయకుడు దగ్గర సరస్వతి పూజా కార్యక్రమము శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సుమారు 100 మంది బాల బాలికలకు పూజా కార్యక్రమంలో కూర్చున్నారు. వారికి అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి చిన్నారులకు నోట్ బుక్కులు పెన్నులు పెన్సిల్లు పూజ సామాగ్రి వారికి అందజేసి పూజ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై నారాయణ సింగ్, శ్రీధర్,జలంధర్ రెడ్డి, సుధాకర్ ,వెంకటేశ్వరరావు, నరేందర్ నాథ్ రెడ్డి,శ్రీనివాసరావు, చెంగల్రెడ్డి , భార్గవ్, రిత్విక్, కళ్యాణ్ కిషోర్ సుమారు 300 మంది పూజా కార్యక్రమంలో పాల్గొని విజయవంతంగా పూజ నిర్వహించారు.పూజ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు పిల్లలకు కాలనీవాసులకు అర్చకులు కిరణ్ శర్మని మరియు కాలనీవాసులను పేరుపేరునా అధ్యక్షులవారు అభినందనలు తెలిపారు.

ఆదిమూల మహాగణపతిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే అష్టైశ్వర్యాలు సమకూర్తాయి

■ కొప్పిశెట్టి దినేష్ కుమార్

కూకట్ వల్లి,సెప్టెంబర్ 13(వార్తాప్రభ):వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదిమూల మహాగణపతిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే అష్టైశ్వర్యాలు సమకూర్తాయని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్ పేర్కొన్నారు. కెపిహెచ్బి డివిజన్ పరిధిలోని గోపాల్ రావు నగర్ కాలనీ లో శ్రీ శివ గణేష్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ గణనాథుని వద్ద కొప్పిశెట్టి దినేష్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కెపిహెచ్బి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజుతో కలిసి ప్రారంభించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిఎన్ఎస్ పృథ్వి, రాజేష్ యాదవ్, సుబ్బు, చెల్లుబోయిన వాసు, కార్తికేయ ధనంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరదబాధితులకు పోడూరు మండల విద్యాశాఖ విరాళం

పోడూరు: సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి వివిధ విరాళాలు ఇవ్వాలని జిల్లా విద్యాశాఖాధి కారి శ్రీమతి జి. నాగమణి గారి పిలుపుకు స్పందించి పోడూరు మండలం లోని ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల లోని విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి రు.1,70, 566/- లు సేకరించి పశ్చిమ గోదావరి జిల్లా విద్యాశాఖాధికారి జి.నాగమణి గారికి శుక్రవారం మండల విద్యాశాఖాధికార్లు జి. విజయకుమార్, జి.వి.సూర్యనారాయణ లు అంద చేశారు. ఈ సొమ్మును జిల్లా విద్యాశాఖ ద్వారా పశ్చిమ గోదావరి కలెక్టర్ గార్కి అందచేస్తారు. ఇంత ఆధిక మొత్తంలో విరాళాలు సేకరించిన పోడూరు మండల విద్యాశాఖాధికారులను, విరాళాలను సేకరించిన అందజేసిన వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులను, ప్రైవేట్ పాఠశాలల మేనేజ్మెంట్లు కలిసి ఆపద కాలంలో ఉన్న వారిని సహృదయంతో సహాయమందించి ఆదుకోవడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖాధికారి అభినందించారు.

సేవా తత్పరులు కొండా విజయ్ కు బి. సి.నేత "భేరి"జన్మదిన శుభాకాంక్షలు

హైదరాబాద్ సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి) శేరిలింగంపల్లి హోప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండ విజయ్ జన్మదిన వేడుకల్లో జై బీసీ తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా "భేరి" మాట్లాడుతూ కొండ విజయ్ హోప్ ఫౌండేషన్ స్థాపించి ఎంతో మంది పేదలకు సేవలు అందిస్తున్న గొప్ప వ్యక్తి కొండా విజయ్ అని అన్నారు. పుట్టినరోజు రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రతి నిత్యం నిరుపేదలకు అండగా నిలుస్తున్న కొండ విజయ కి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాయుడు, ఎన్ ఎన్ రెడ్డి టైలర్ ప్రొప్రైటర్ కుశలసింహారెడ్డి, బీసీ నాయకులు ఎస్ హరికృష్ణ చారి, ఎండి ఆసిఫ్, మరెందరో ప్రజా ప్రతినిధులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని కొండ విజయ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

వినాయక నవరాత్రులలో భాగంగా అన్నదాన కార్యక్రమం

హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్13(వార్తాప్రభ)వీరమాచినేని బుజ్జీ కమిటీ ఆధ్వర్యం లో వేలేరు రోడ్ లోని సి ఐ ఆఫీసు దగ్గర వినాయకుని నవరాత్రులలో

భాగంగా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుమారుగా 800 పైగా భక్తులు అన్న తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. 20000 రూపాయల వినాయకుడి విగ్రహాన్ని చెన్నుబోయిన వీరాంజనేయులు, నాగమణి దంపతులు అందజేశారు. విగ్రహాన్ని. ఈ అన్నదాన కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు,వీరమాచినేని శివ, సౌజన్య, వెలగపూడి సురేష్, పోతుమర్తి శివ రామకృష్ణ, గూడవల్లి మధుసూదన్ రావు, ఊహ, పాలడుగు రామకృష్ణ, గూడవల్లి నవ్య, ముప్పాళ్ళ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం నేత సీతారాం ఏచూరి కి ఘన నివాళి

వీరులపాడు,సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి) సిపిఎం ఆఫీస్ నందు కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ జరిగినది. ఈ సంతాప సభలో సీనియర్ కామ్రేడ్ వట్టి కొండ పార్థసారధి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చాట్ల రవి మరియు వట్టి కొండ రమేష్ వాసిరెడ్డి, రాంబాబు, మచ్చ సత్యనారాయణ ,మేదర నాగేశ్వరరావు, రామకృష్ణ లు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మైలవరం/చంద్రాల,సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి) :వరద బాధితుల సహాయార్థం రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన నిత్యవసర సరుకుల కిట్ల ను మండలంలోని చంద్రాల గ్రామం లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ శుక్రవారం వినియోగదారులకు అందజేశారు. మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా వరద బాధితులతో పాటు రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి నిత్యవసర సరుకులు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.గ్రామంలో జరుగుతున్న ఎన్యుమరేషన్ ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం నియోజవర్గ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ),ఎన్డీఏ మహాకూటమి నాయకు లు పాల్గొన్నారు.

శ్రీ బాల గణపతి స్వామి వారిదేవస్థానంలో లక్ష్మీ గణపతి హోమ పూజలు

గుడివాడ :సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి) పుల్లలపాడు పంతెన వద్ద గల శ్రీ బాల గణపతి స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్రుల మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించిన లక్ష్మీ గణపతి హోమ పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వేద పండితులు స్వర్ణ శివరామకృష్ణ పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా హోమ పూజలు జరిగాయి. స్వామి వారి ఆశీస్సులతో దేవస్థానంలో గణపతి నవరాత్రుల మహోత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయని దేవస్థాన కమిటీ పెద్దలు పొన్న నాగమల్లేశ్వరరావు, తిప్పా కోటేశ్వరరావు తెలియజేశారు. లోక కళ్యాణార్థమే నేడు దేవస్థాన ప్రాంగణంలో లక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహించామని వేద పండితులు స్వర్ణ శివరామకృష్ణ పేర్కొన్నారు. హోమ పూజల్లో పెద్ద సంఖ్యలో దంపతుల జంటలు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

టిడ్కో కాలనీలో అన్న సంతర్పణ కార్యక్రమం.. : విఘ్నేశ్వరస్వామి నవరాత్రులలో భాగంగా టిక్కో కాలనీలో ఉన్నటువంటి విఘ్నేశ్వరస్వామి వారి మండపము నందు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు స్వామి వారి అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గుడివాడ జనసేనపార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొనగా.. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేమూరి త్రినాథ్, సాయన రాజేష్, బుడమ రాజు, కోసూరి ఆంజనేయులు, పడాల పూర్ణ, వినోద్, వెంకటేష్, నవీన్, పవన్, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యజ్ఞానికి సీఎంను ఆహ్వానించిన విశ్వబ్రాహ్మణులు

- ఈనెల 17వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమాలు జరపాలని సీఎం ఆదేశాలు

నందిగామ సెప్టెంబర్ 13 (వార్త ప్రభ):-విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమాలను జిల్లా కేంద్రాలలో కలెక్టర్ల సమక్షంలోనూ మండల కేంద్రాలలో రెవిన్యూ అధికారి సమక్షంలోనూ గ్రామ కేంద్రాలలో గ్రామ అధికారి సమక్షంలో జరపాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారని విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ తెలియజేశారు. శుక్రవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులతో కలిసి ఈనెల 17వ తేదీన జరగనున్న విశ్వకర్మ మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనవలసినదిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆహ్వానించారు. తమ ఆహ్వానానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్టు సత్యనారాయణ తెలిపారు.విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమాలను అతి వైభవంగా జరిపేటందుకు సంకల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ ధనమూరు లక్ష్మీనరసింహ చారి,ఎన్టీఆర్ జిల్లా గౌరవ అధ్యక్షులు ధనాలకోట శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కనీవినీ ఎరుగని రీతిలో కలశ పూజ

కాకినాడ సెప్టెంబర్13(వార్తాప్రభ)బంగారు వెండి అండ్ డైమండ్స్ వర్తక సంఘం ఆధ్వర్యంలో 85వ గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శుక్రవారం వర్తక సంఘం అధ్యక్షుడు అనిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో కలశ పూజ అత్యంత వైభవోతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ పులవర్తి సీతారామ మూర్తి ,రామకృష్ణలు మాట్లాడుతూ పులపర్తి జ్యూయలర్ అధినేత పులపర్తి సీతారామమూర్తి, పిఎస్ వి జ్యూయలర్స్ అధినేత పులపర్తి శ్రీనివాస్, పులపర్తి సోమరాజు గారి అల్లుడు సమయమంతుల శ్రీకృష్ణల సహకారంతో 500ల మంది ముత్తైదువులచే ఈ కలశ పూజ అత్యంత వైభవోతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పూజా కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన తెలిపారు.ఈ పూజా కార్యక్రమంలో మట్టపల్లి శ్రీనాథ్,బవిరిశెట్టి విశ్వనాథం,మహదిక్ శ్రీనివాస్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రూ.5 లక్షలు మంజూరు

బాధిత కుటుంబానికి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

జి.కొండూరు: సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి) ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలంలోని హవేలి ముత్యాలంపాడు గ్రామానికి చెందిన చల్లా మోహనకృష్ణ (29)ఇటీవల బుడమేరు వరద నీటిలో మునిగి మృతిచెందిన విషయం తెలిసిందే.మృతురాలి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం కింద రూ.5లక్షల మంజూరైంది.ఈ సాయాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ శుక్రవారం సాయంత్రం హెచ్ ముత్యాలంపాడు వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులకు చెక్కురూపంలో అందజేశారు.ఎమ్మెల్యే వెంట జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహన్ రావు(గాంధీ), స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎంబీసీ చైర్మన్ జరిపెటి జైపాల్

కూకట్ పల్లి,సెప్టెంబర్13 (వార్తాప్రభ):శేర్లింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ లో శుక్రవారం మందుల శివకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ నిర్వహించారు.అనంతరం వారికి నిర్వాహకులు శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా జరిపెటి జైపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విగ్నేశ్వరుని ఆశీర్వాదంతో ఆనందంగా జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్, మందుల శివకుమార్,సోపాన్ రావు,రాజు యాదవ్,కృష్ణ,సంగా రెడ్డి,విష్ణు,కృష్ణ,మల్లేష్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనా ఢీకొట్టిన టిప్పర్!!!

నుజ్జు నుజ్జుగా నలిగిన కూలీ చెయ్యి!!!

మచిలీపట్నం సెప్టెంబర్13 వార్తా ప్రభ ప్రతినిధి):మచిలీపట్నం శుక్రవారం హౌసింగ్ బోర్డ్ కాలనీ గాయత్రి స్కూల్ వద్ద లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. నుజ్జు నుజ్జుగా నలిగిన కూలీ చెయ్యి సేకరించిన వివరాలు ప్రకారం పోర్టు పనులను నిమిత్తం విజయవాడ నుంచి మచిలీపట్నం పోర్టుకు వెళుతున్న భారీ టిప్పర్ రోజువారి కూలి పనులు చేసుకుంటూ కాలం వెళ్లబోస్తున్న రంగు పని మేస్త్రి పెయింటర్స్ కాలనీకి చెందిన కాగిత శివ ప్రసాద్ అలియాస్ నాని చెయ్యి పై నుండి వెళ్లడంతో నుజ్జు నుజ్జు గా నలిగింది. ప్రమాదానికి గురైన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం బందర్ సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాక లారీ నడుపుతున్న డ్రైవర్ పూర్తిగా మద్యం సేవించి ఉండటం సామర్థ్యానికి మించి అధిక లోడు తో లారి నడపడం ప్రమాదానికి కారణమని తెలుస్తోంది

నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించక కృంగిన రోడ్డు

శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 13 (వార్తాప్రభ):చందానగర్ సర్కిల్ 21 పరిధిలోని చందానగర్ డివిజన్ మదీనగూడ దీప్తిశ్రీ నగర్‌హౌనుంచి శాంతినగర్ వెళ్ళే మలుపు నడి రొడ్డులోహా రోడ్డు కుంగి భారీ గుంత ఏర్పడింది.నిత్యం వేలాది మంది తిరిగే ప్రాంతం కావడం శుక్రవారం మధ్యాహ్నం 3 గం సమయంలో ఉన్నట్టుండి రోడ్డు కుంగడంతోభారీ గుంత ఏర్పడింది.దీంతో సుమారు 3 మీ వెడల్పు,2 మీ లోతులో గుంత ఏర్పడింది.దీంతో స్థానికులు భయ భ్రాంతులకు లోనయ్యారు.వెంటనే అప్రమత్తం కావడంతోపాటు అధికారుల దృష్టికి తీసుకు రావడంతోపెద్ద ప్రమాదం తప్పింది.రోడ్డున అనుకొని ఉన్న ఓపెన్ నాలా నుంచి నీరు డ్రైనేజీ పైప్ లైన్ లో నుంచి రోడ్డు మధ్యకు రావడంతో ఉన్నట్టుండి కింద రోడ్డు కోతకు గురైనట్టు తెలుస్తోంది.కాగా సీవరేజీ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడంవల్లనే రోడ్డు కుంగు బాటుకు కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇంజనీరింగ్ అధికారులు అక్కడకు చేరుకొని పరిశీలిస్తున్నారు.

వరద బాధితులకు మమతల పందిరి సేవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 13(వార్తాప్రభ)బుడమేరు వరదల వల్ల విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రికలో సర్వస్వం కోల్పోయిన ప్రజలకు మమతల పందిరి సేవాసమితి ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు లంక రమేష్ మాట్లాడుతూ పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలను ఆదుకోవడంలో మమతల పందిరి సేవా సమితి ముందుంటుందని అన్నారు టీ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ మాట్లాడుతూ బాపులపాడు మండలం వీరవల్లి నుండి మమతల పందిరి సేవా సమితి వారు వచ్చి కండ్రిక ప్రజలకు సహాయం చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ ఫౌండర్ ట్రస్టీ పరుచూరి రామకృష్ణ,శ్రీ లక్ష్మీ హర హర పుత్రసేవా సమితి అధ్యక్షులు పరుచూరి రాము, సమితి సభ్యులు పడమటి రామకృష్ణ, మేక రాధా, సంవత్సరాదేవి తదితరులు పాల్గొన్నారు

మధ్యాహ్నం భోజనం ఏజెన్సీలోకి ప్రవేశించిన రాజకీయం

మా పార్టీకి అనుకూలంగా లేరు, మీరు ఉండడానికి వీల్లేదని హూకం జారీ చేస్తున్న నాయకులు అభాగ్యులపై దౌర్జన్యానికి పాల్పడిన నాయకులు తీరుపై మండిపడుతున్న ప్రజా సంఘాలు

వీరుల పాడు,సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి) 20 సంవత్సరాల నుంచి ఏ మచ్చ లేకుండా మధ్యాహ్న భోజనం ఏజెన్సీని నడుపుకుంటున్నాను,నాకు పిల్లలు లేరు, పాఠశాలలో ఉన్న పిల్లలే నా పిల్లలని భావించి అంకితభావంతో పనిచేస్తున్నాను. నాకు సమాచారం లేకుండా ఏజెన్సీ నుంచి నన్ను తొలగించడం దుర్మార్గం. రాజకీయ నాయకులకు ఈ పని సరైన పద్ధతి కాదని కన్నీటి పర్వతంలో ఏజెన్సీ నిర్వాహకులు.. వీరులపాడు మండలం, జుజ్జూరు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ నిర్వాహకులకు ఎటువంటి సమాచారం లేకుండా తొలగించిన వైనం. దీనిపై ఏజెన్సీ నిరాకులు షేక్ మాజాన్ బి మరియు హెల్పర్స్ శుక్రవారం ఉదయం పాఠశాల ముందు నుంచొని నిరసన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు దశాబ్దాలుగా రాజకీయాల కతీతంగా, నిజాయితీగా తాము నిర్వహిస్తున్న సేవను పరిగణనలోకి తీసుకుని, తమను కొనసాగించాలని వారు కోరుతున్నారు.

ఎమ్మెల్యే రాము పిలుపు మేరకు బి.సి. సంఘం

ఆధ్వర్యంలో నిత్యావసరవస్తువులు పంపిణీ..

గుడివాడ :,సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి) ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా బి.సి. సంఘం రూ. లక్ష రూపాయిల విలువ గల నిత్యావసర వస్తువులు పంపిణీ చేసినట్లు కృష్ణాజిల్లా బి.సి. నాయకులు దేవరపల్లి లక్ష్మీకోటయ్య (కోటి) తెలిపారు. శుక్రవారం స్థానిక బంటుమిల్లి రోడ్డు లోని భీమేశ్వర దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ లోని బి.సి. సంఘం కార్యాలయం వద్ద నుండి నందివాడ బుడమేరు ముంపు గ్రామాలు.. తుమ్మలపల్లి, రామాపురం, గండేపూడి లలోని బాధితులకు ఉపయోగపడే రూ. 1లక్ష రూపాయిల విలువ చేసే నిత్యావసరవస్తువులను స్వయంగా వెళ్ళి అందజేశారు. ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపు మేరకు నందివాడ మండలం లోని ముంపుకు గురైన గ్రామాలలో ఉన్న ప్రజలకు నిత్యావసరవస్తువులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి. నాయకులు పాతూరి కోటయ్య, కొడాలి శ్రీకాంత్, సత్యం, మణికంఠ, రాఘవులు, కొక్కిరిపాటి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార లోపం వల్ల రక్తహీనత- సిడిపిఓ

మచిలీపట్నం సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)బందరు మండలం తాళ్లపాలెం పంచాయితీలో సమగ్ర శిశు అభివృద్ధి పథకం(ఐసిడిఎస్) ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు శుక్రవారం గ్రామం హైస్కూల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులను బాలింతలను ఉద్దేశించి సీడీపీఓ గ్లోరీ మాట్లాడుతూ

అంగన్వాడీ కేంద్రాలలో ఈ నెలాఖరు వరకు జరిగే పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా గర్భవతులు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు పౌష్టికాహారం రక్తహీనతకు గల కారణాలు వివరించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం ఆర్థిక అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. పోషకాహారం తీసుకోవడం వల్ల వనగూరే ప్రయోజనాలను ఆమె వివరించారు. బాలికలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జోష్నాదేవి ఏ.యన్.యమ్ సుధారాణి వన్ స్టాప్ సెంటర్ స్టాఫ్ పంచాయతీ పరిధిలోని అంగన్వాడి సెంటర్ల కార్యకర్తలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు దుప్పట్ల పంపిణీ

ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 13(వార్తా ప్రభ ప్రతినిధి):- వరదల కారణంగా నర్వం కోల్పోయిన బాధ్యులకు తమ వంతు సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు కాలుష్య నియంత్ర పోరాట సమితి సభ్యులు. అందులో భాగంగా కొండపల్లి మరియు మూలపాడు లో వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సుమారు 500 కుటుంబాలకు దుప్పట్లు పోరాట సమితి ఆధ్వర్యంలో అందించారు. ప్రజలకు కష్టం వచ్చినప్పుడు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని, ఎవరికి తోచిన సహాయం వారు అందించాలని, మనిషికి మనిషి తోడుగానిల్వాల్సిన కష్ట కాలం ఇదని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఊపిరితిత్తులు నిపుణులు డాక్టర్ బాలకృష్ణ ,కాలుష్య నియంత్రణ ప్రజా పోరాట సమితి సభ్యులు భవాని, మాధురి,నగీనా, హైదర్,నాగమణి, రెడ్డి, అనిల్ డ్యాని, భద్ర,నాగరాజు, శ్రీ లక్ష్మి, స్వాతి, సాహితి, కరీముల్లా,రాజేంద్ర రహితుల్లా తదితరులు పాల్గొన్నారు.

విద్యపై దృష్టి పెడితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు- సర్కిల్ ఇన్స్పెక్టర్ వాసా

మచిలీపట్నం సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి) కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ఉత్తర్వుల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్చార్జి డిఎస్పి అబ్దుల్ సుభాన్ వారి పర్యవేక్షణలో , మచిలీపట్నం మహిళా పోలీస్ స్టేషన్ ఇనస్పెక్టర్ వాసా వెంకటేశ్వరావు మచిలీపట్నంలోని పద్మావతి కళాశాల నందు శుక్రవారం విద్యార్థినులకు వివిధ అంశాలపై అవగాహనా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి, చెమటోడ్చి మీ చదువులకోసం ఎంతో నమ్మకంతో చదువుకుంటారనే ఆశతో కళాశాలకు పంపిస్తున్నారని , మీరు తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయకుండా చదువు మీద శ్రద్ధ పెట్టి , భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని , చెడు అలవాట్లకు చెడు స్నేహాలకు చెడు ఆలోచనలకు తావు లేకుండా , చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థాయికి చేసుకోవాలని, అదేవిధంగా బాల్య వివాహాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సైబర్ నేరాల బారిన పడకుండా ఎలా ఉండాలి, డయల్- 100, డయల్-112 కాల్స్ గురించి వివరించారు . ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ మస్తాన్ ఖాన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భారతి సింగరాజు , మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్రాంత తపాలా ఉద్యోగుల ధర్నా

కాకినాడ :సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి) పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ తపాలా విశ్రాంత ఉద్యోగులు కాకినాడ ప్రధాన తపాలా శాఖ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఏన్సీసీపీఏ,ఆల్ ఇండియా పోస్టల్ ,ఆర్.ఏమ్.ఏస్ పెన్సనర్స్ కేంద్ర శాఖ పిలుపు మేరకు తమ డిమాండ్ల సాధనలో భాగంగా పాత పెన్షన్ విధానం అమలు పరచాలని డిమాండు చేశారు. 2003ముందు ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం రీక్రూట్ అనవారు ఓపిఏస్ ఎంచుకున్న వారి నుండి ఎటువంటి బకాయలు వసూలు చేయరాదన్నారు.నూతన పెన్షనర్స్ దారులకు సిజిహెచ్ఏస్ ఫిక్సెడ్ మెడికల్ అలవన్స్ లు అమలు పరచాలని,రైల్లో సీనియర్ సిటిజన్ రాయితీ లు పునరుద్ధరించాలని,8వ వేతన సంఘం వేయాలని,18 నెలల డి.పి బకాయిలు వెంటనే చెల్లించాలని,బిఏస్సెన్ఎల్ పెన్షన్ దారులకు పింఛను రివైజ్ చేయాలని,బ్యాంక్ పింఛన్లు దారులకు పించన్ వెంటనే రివైజ్డ్ చేయాలని,కమ్యూటేషన్ పీరియడ్ 15 సంవత్సరముల నుండి 10 సంవత్సరములకు తగ్గించాలని, జూన్30 డిసెంబర్31 రిటైర్ అయిన అందరికి ఒక నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని, పించన్ దారులకు 80 సంవత్సరముల వచ్చిన వెంటనే అదనపు పింఛను ఇవ్వాలని,పింఛను దారులకు 65 సంవత్సరములు వచ్చిన వెంటనే అదనపు పింఛను ఇవ్వాలని, పెన్షనర్స్ సంఘం గుర్తింపునకు సరియైన మార్గ దర్శకాలు జారీ చేయాలని నేషనల్ లిటిగేషన్ పాలసీని వెంటనే ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమములో తురగా సూర్యారావు నాయకులు జి.వి లక్ష్మి ,ఏమ్.కుర్మారావు,కె సుభద్ర,వై.కామేశ్వరరావు, ఏమ్.రామమోహనరావు, సిహెచ్ విఆర్ .పంతులు, పి.డి.జె విక్టర్,సీహెచ్. అప్పారావు ,కె.సూర్య నారాయణ,రాంబాబు గణపతి రావు పాల్గొన్నారు.

: జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో బాలాజీనగర్ సాయిబాబా గుడి వ్యవస్థాపకులు బాబా కుమారుడు సన్నపురి భాను ప్రకాశ్ గురువారం మృతి చెందడంతో వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్- **-వార్తా ప్రభ, జవహర్ నగర్**

రాస్తారోకోతో కదం తొక్కిన "రామగుండం ఫైటర్"!!

■ కౌశిక్ రెడ్డిపై జరిగిన దాడి హేయమైన చర్య ■ ఘటనకు సంబంధించిన కాంగ్రెస్ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాల్సిందే ■ రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

పెద్దవల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 13 (వార్తాప్రభ ప్రతినిధి) రాస్తారోకోతో గోదావరి బ్రిడ్జిపై పార్టీ నాయకులు, శ్రేణులు మహిళ నాయకులతో కలిసి కదం తొక్కినారు రామగుండం ఫైటర్. వివరాల్లోకి వెళితే గురువారం హైదరాబాదులో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన మరో ఎమ్మెల్యే గాంధీ అనుచరుల వీరంగం దాడిని తీవ్రంగా ఖండిస్తూ భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు రామగుండం మాజీ శాసనసభ్యులు చందర్. పోలీసుల ఎదుట ఈ స్థాయిలో దాడి చేసిన వారిని

చట్టపరిదిలోకి తీసుకొని కఠినంగా శిక్షించకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని నిరసన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నిరసన తెలియజేస్తే పోలీసు బలగాలతో అడ్డుకుని అక్రమ అరెస్టులు చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఆక్రోషం వ్యక్తం చేశారు. ప్రజా పాలనని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్నది మాత్రం అణిచివేత పాలన, గూండా పాలన అని తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతూ ఆరోపణలు చేశారు. నిరసన కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బిజెపి సభ్యత్వ నమోదుని విజయవంతం చేయాలి

■ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ బోగవల్లి శ్రీధర్ పిలుపు

విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)బిజెపి సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఎన్టీఆర్ జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ బోగవల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు. శుక్రవారం భవానిపురంలోని ఎన్టీయే కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బోగవల్లి శ్రీధర్ మాట్లాడుతూ సెప్టెంబర్లో క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంవిజయవంతంగా ప్రారంభించామన్నారు. ఇటీవల సంభవించిన వరదల దృష్ట్యా బిజెపి నేతలు అంతా సహాయక చర్యలో ఉండటం వలన సభ్యత్వ నమోదు కొంతమేర నెమ్మదించిందన్నారు. విపత్తు సమయంలో పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరి ఆదేశాల మేరకు అడ్డూరి శ్రీరామ్ నాయకత్వంలో కూటమి నేతలతో కలిసి శరవేగంగా బాధితులకు సహాయ సహకారాలను అందించామన్నారు. గతంలో పశ్చిమ లో 25 వేల సభ్యత్వాలు నమోదు చేయబడ్డాయని రానున్న రోజుల్లో ఆ సంఖ్యను 75 వేల పైచిలుకు సభ్యత్వాలే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో దశాబ్ద కాలంగా బ్రహ్మాండమైన అభివృద్ధి, సంక్షేమ, పాలన సాగుతుందని అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పిలుపుమేరకు మరింత ఉత్సాహంగా పనిచేస్తూ సభ్యత్వ నమోదును విజయవంతం చేస్తామన్నారు. ఓబిసి మోర్చా రాష్ట్ర కోశాధికారి బి ఎస్ కే పట్నాయక్ మాట్లాడుతూ ఈసారి పార్టీ సభ్యత నమోదు అన్ని రికార్డులను బ్రేక్ చేస్తుందని అన్నారు. విపత్తు సమయంలో పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి నాయకత్వంలో బడుగు బలహీన వర్గాల వారందరికీ అండగా నిలిచామన్నారు. యువతరం బిజెపి సిద్ధాంతాల వైపు మొగ్గు చూపుతుందని 18 నుంచి 25 ఏళ్ల లోపు వారందరూ స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. నాయకులు కార్యకర్తలు బిజెపి బలోపేతానికి కృషి చేయాలని ప్రతి గడపగడపకు బిజెపి సభ్యత్వం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి గన్నవరపు శ్రీనివాస్, కోశాధికారి ఆవ్వారు బుల్లబ్బాయి, కార్యదర్శి నున్న కృష్ణ, సెక్రెటరీ వేరుకొండ ఉమాకాంత్, చేనేత కన్వీనర్ సత్య సాయి ప్రసాద్ పైలా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 28 నుంచి ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సమావేశాలు

- టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి

భద్రాద్రికొత్తగూడెం, సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐఎఫ్ డబ్ల్యూ జే) జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని మధుర(బృందావన్) లో జరుగుతాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలోని టిడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు కే విక్రమ్ రావు అధ్యక్షతన మూడు రోజుల పాటు మధుర(బృందావన్) లో జరగనున్న జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో తెలంగాణ ప్రతినిధులతో పాటు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ఐఎఫ్ డబ్ల్యూజే ఆఫీస్ బేరర్లు, జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఆయా రాష్ట్రాల అనుబంధ జర్నలిస్టు యూనియన్ ల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాల సందర్భంగా నేషనల్ కన్వదరేషన్ ఆఫ్ న్యూస్ పేపర్స్, న్యూస్ ఏజన్సీస్ ఎంప్లాయిస్ యూనియన్ల సమావేశం కూడా జరుగు తుందని, దీనికి కాన్ఫదరేషన్ ఆధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకాంత్ దీక్షిత్ నేతత్వం వహిస్తారని తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, ఆయా రాష్ట్రాలలో జర్నలిస్టుల సమస్యలపై సమావేశాల్లో చర్చించి కార్యాచరణను రూపొందిస్తారని తెలిపారు. ముఖ్యంగా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను మీడియ కౌన్సిల్ గా మార్పు, డిజిటల్, సోషల్ మీడియా ఎదుర్కొంటున్న సమస్యలు, జాతీయ పెన్షన్ విధానం, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర అంశాలపై సమావేశాల్లో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశాలలో తెలంగాణ నుంచి నేషనల్ కౌన్సిల్ సభ్యులు, వివిధ జిల్లాల ఫెడరేషన్ ప్రతినిధులు పాల్గొంటారని, వీరంతా ఈనెల 27న బయలుదేరి 28వ తేదీన సమావేశాలకు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు పూదోట సూరిబాబు, జిల్లా కార్యదర కుండెబోయిన వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు కటారి కృష్ణ, డి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

"న్యూస్" ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణులకు వృత్తి పరికరాలు పంపిణీ

విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ నగరంలో వరదల కారణంగా సెలూన్ షాపులు పూర్తిగా నీట మునిగి వృత్తి పరికరాలు కోల్పోయిన పేద వృత్తిదారులకు "న్యూస్" (నాయి బ్రాహ్మణ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సర్వీసెస్) అవసరమైన పనిముట్లు శుక్రవారం ఉదయం అందచేసింది . స్థానిక కొత్తపేటలో ఉన్న నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎం రవీంద్రనాథ్ బాబు మాట్లాడుతూ విపత్తు నుండి బయటపడి సాధారణ జీవితం కొనసాగించాలంటే వృత్తి పరికరాలు చాలా అవసరమని , అందుకే దాదాపు లక్షన్నర రూపాయల వ్యయంతో 120 మంది నాయి బ్రాహ్మణ వృత్తిదారులకు పరికరాలు అందజేసినట్లు తెలిపారు. నష్టపోయిన వృత్తిదారులకు రెండు కత్తెరలు రెండు కత్తులు ఒక ట్రిమ్మింగ్ మిషన్ తో పాటుగా రెండు దువ్వెనలు , షేవింగ్ క్రీమ్ వంటి పరికరాలను అందజేశారు . మెడికల్ ఎంప్లాయిమెంట్ బోర్డు మెంబర్ సెక్రటరీ మునుగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులకు అద్భుతంగా సేవలు అందిస్తోందని ,ప్రభుత్వ సేవలకు తోడుగా న్యూస్ సంస్థ వృత్తి పరికరాలు అందించటం వల్ల దైనందిన జీవితం మరల ప్రారంభం అవుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మల్కాపురం కనకారావు , అన్నవరపు బ్రహ్మయ్య , న్యూస్ కోశాధికారి జి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యూస్ సభ్యులు అందిస్తున్న ఆర్థిక సహాయంతోనే సేవా కార్యక్రమాలు నిర్వహించగలుగుతున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం నాయకులు కొమ్మవరకు భాను ప్రసాద్ , ఏసీబీ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మున్నంగి నాగరాజు , సంక్షేమ సంఘం పూర్తి విభాగం కన్వీనర్ రాయవరపు గణపతి , కనకదుర్గ నాయి బ్రాహ్మణ క్షౌరవృత్తిదారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు డి రాము , నవిరి మహేష్ , నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు డి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు .

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవా- డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్

జవహర్ నగర్, సెప్టెంబర్,13:(వార్తా ప్రభ)జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, 8వ డివిజన్, విగ్నేశ్వర కాలనీలో ఏకదంతా యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ హాజరైయ్యి వైద్య పరీక్షలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలంతా ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి , డాక్టర్ ఆర్యాస్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ ఆసుపత్రి, ఆర్వి డయాగ్నస్టిక్స్ వారు జవహర్ నగర్ ప్రజల ఆరోగ్య సంరక్షణకై ఉచితంగా పరీక్షలు చేసిన ఆసుపత్రి వారికి ధన్యవాదాలు తెలుపుతూ, వైద్య శిబిరాన్ని ఏర్పాటు ఏర్పాటు చేసిన ఏకదంతాయత అసోసియేషన్ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మల్లారెడ్డి , సుబ్రహ్మణ్యం, భాస్కర్, ప్రేంచంద్, యూత్ కమిటీ సభ్యులు ప్రదీప్, ప్రసన్న, బన్నీ, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బంది రాజుకి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన శివాజీ సేవా సమితి

కీసర,నాగారం, సెప్టెంబర్,13:(వార్తా ప్రభ) నాగారం మున్సిపాలిటీ లో వనిచేస్తున్నటువంటి మున్సిపల్ సిబ్బంది రాజుకి గత రెండు నెలలుగా మెన్నుపూస సమస్యతో బాధపడుతూ ఇంటి దగ్గర ఉంటున్నాడు. ఈఎన్ఐ హాస్పిటల్లో చూపించుకుంటే డాక్టర్లు సర్జరీ చేయాలి అని అన్నారు. సర్జరీ చేసిన తర్వాత సుమారుగా ఐదు నుంచి ఆరు నెలలు విశ్రాంతి తీసుకోవాలని అన్నారు. విశ్రాంతి సమయంలో జీతం లేనందువలన ఇంటి ఆర్థిక పరిస్థితులు భారం కావద్దని మానవతా దృక్పథంతో శివాజీ సేవ సమితి వారు రాజు కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది.అనంతరం శివాజీ సేవ సమితి వారు మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీలో ప్రజల కోసం పని చేస్తున్న సిబ్బందికి ఇబ్బందుల్లో ఉన్నప్పుడు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ సేవా సమితి సభ్యులు కర్ర వెంకటేశ్వరరావు, మల్ రెడ్డి సతీష్ రెడ్డి, గంద్ర కమలాకర్, పోతున శెట్టి వెంకటేశ్వర్ రావు, వినయ్ రెడ్డి, వల్లాల శ్రీనివాస్, సురేష్ శేఖర్ రెడ్డి,జూపల్లి నరేష్, బి ఎస్ ఎన్ ఎల్ రమేష్, రమణాచారి, సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జీవితం కోసం ఓజోన్!!

■ పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత

■ లయన్స్ క్లబ్ సభ్యులు సోమారపు లావణ్య

పెద్దవల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 13 (వార్తాప్రభ ప్రతినిధి)జీవితం కోసం ఓజోన్ పొరను పరిరక్షించాలి అని పిలుపునిచ్చారు లయన్స్ క్లబ్ నాయకులు సోమారపు లావణ్య అరుణ్ కుమార్. ఈ మేరకు శుక్రవారం కేసిపుల్లయ్య పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు డ్రాయింగ్ వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లావణ్య అతిథిగా హాజరై విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... భూమిని ఆవరించి ఉన్న ఓజోన్ పొర మానవాళికి రక్షణ కవచంలా ఉందన్నారు. మానవ చర్యలే ప్రకృతిని అధికంగా నష్ట పరుస్తున్న నేటి ఆధునిక కాలంలో మనం చేసే ప్రతి పనీ పర్యావరణాన్ని ప్రభావితం చేస్తుందనే స్పృహ అందరిలో ఉండాలి. అప్పుడే ఓజోన్ పొరకి నష్టం వాటిల్లదు. అందుకోసం ప్రతి ఒక్కరు విధిగా పలు పర్యావరణ హిత పనులని ఆచరించాలి అని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక, టీచర్లు వెంకటేష్, ప్రశాంత్, శ్రీ రేఖ, అలేఖ్య, ఉషారాణి, సుమన్, లయన్స్ క్లబ్ సభ్యులు మంజుల, రజిత, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్రమిత చెరువులపై సర్వే నిర్వహించాలి

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్.

భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)ఆక్రమిత చెరువులపై సర్వే నిర్వహించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు.శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో జిల్లా కేంద్రానికి చుట్టూ ఉన్న గ్రామాల పరిదిలో చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని ఎక్కడికక్కడ బాహుళ అంతస్తులు భవనాలు నిర్మించారనిఫుల్ ట్యాంక్ లెవల్,బఫర్ జోన్ లలో విచ్చలవిడిగా ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేపట్టారని,కొంతమంది రాజకీయ నాయకులు డబ్బున్న స్వార్థపరులు చెరువులను ఆక్రమించుకొని ఇల్లులు కట్టుకోవడం,బాహుళ అంతస్తుల భవనాలు నిర్మించడం లేకపోతే అస్థలలను ఆక్రమించి రియల్ ఎస్టేట్ వెంచర్లు వేసి అమ్ముకోవడం ఏదైతే చేస్తున్నారో ఇది క్షమించరాని నేరమని ఇవాళ ప్రకృతి వైపరీత్యం కంటే కూడా ఇలాంటి ఆక్రమణదారులు చేస్తున్న తప్పుడు చర్యల వల్ల తీరని నష్టం జరుగుతుందన్నారు. చంచుపల్లి,లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్,పాల్వంచ పట్టణ,మండలాల్లో జరిగిన ఆక్రమణలపై ఇరిగేషన్,అగ్రికల్చర్,రెవిన్యూ,మునిసిపల్ అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి ఆక్రమణలకు గురైన చెరువులపై సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. 10రోజుల క్రితం మహబూబాబాద్ లో ముఖ్యమంత్రి అన్ని జిల్లా అధికారులకు చెరువులకు సంబంధించిన వివరాలు సేకరించి ఫుల్ ట్యాంక్ లెవల్,బఫర్ జోన్ లెవల్,అదేవిదంగా కాలువలు,నాళాలు ఏవైతే ఆక్రమించుకున్నారో వాటన్నిటిని తొలగించే కార్యక్రమం నిర్వహించాలని స్వయంగా ఆదేశాలు చేసినా నేటికీ జిల్లాలో ఆ విధంగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు??.తక్షణమే జిల్లా అధికారులు స్పందించి ఆక్రమణలకు గురైన చెరువుల జాబితాలను సిద్ధం చేయాలని డిమాండ్ చేశారు...

వరద నష్టంను స్వయంగా పరిశీలించి రాష్ట్రానికి తగిన సాయం అందించండి

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ వినతి

విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 13: (వార్తా ప్రభ ప్రతినిధి)వరదల వల్ల రాష్ట్రంలో పలు ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, స్వయంగా వచ్చి వరద నష్టాన్ని చూసి రాష్ట్రానికి తగిన సాయం అందజేయాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ కుమార్ శుక్రవారం ఒక లేఖ వ్రాశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏపిలో పెద్ద ఎత్తున భారీ వర్షాలు, వరదల కారణంగా ఎన్టీఆర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో లక్షలాది మంది నిరాశ్రయులయ్యారని, వేల ఎకరాల పంటలు నష్టపోయాయని, వందల కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఒక్క ప్రకాశం బ్యారేజ్ కాకుండా బుడమేరు,మున్నేరు వరదలు వల్ల గండ్లు పడి ప్రజలకు రైతులకు తీవ్రంగా నష్టం జరిగిందని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. బుడమేరుకు గండ్లు పడటం వల్ల వరద నగరం లోకి రావడం వల్ల మూడొంతుల బాగం విజయవాడ పూర్తిగా వరదల్లో మునిగిపోవడంతో పది రోజుల పాటు జనజీవనం అస్తవ్యస్తమైందని తెలిపారు. ముఖ్యంగా రోజువారీ కూలీలు, చేతి వృత్తులు చేసుకునే వాళ్ళు, పారిశ్రామిక ప్రాంతాలు దెబ్బతిన్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇంటికి నష్టపరిహారం పది వేల రూపాయలు, రైతుకు ఎకరాకు పది వేల రూపాయలు ఇవ్వాలని చూస్తోందని అయితే ఆ నష్టాన్ని యాభై వేలకు పెంచాలని,ఆ సాయం కూడా తక్కువే అని పేర్కొన్నారు. వరద ముంపు ప్రాంతాల్లో నగరంలో గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న ప్రతి ఒక్కరికీ నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వరదల వల్ల చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు ఉదారంగా సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పశువులు, గొర్రెలు,కోళ్ళు పెంపకం మీద ఆధార పడిన రైతులకు, చేపల చెరువులకు విపరీతంగా నష్టం జరిగిందని ఆ మెమోరాండంలో ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. వీటన్నిటినీ మీరు స్వయముగా వచ్చి పరిశీలించి పరిహారం ఇవ్వాలని కేంద్ర ఆర్థిక మంత్రికి ఆకుల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

వరద బాధితులను ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఆదుకోవాలి

- ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి సెప్టెంబర్ 13 వార్తా ప్రభ ప్రతినిధివిజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి 20 వేల రూపాయల చెక్కును విద్యుత్ కాంట్రాక్టర్ షేక్ ముస్తాక్ శుక్రవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి టిడిపి కార్యాలయం అమరావతి గ్రౌండ్స్ లో అందజేశారు. ఈ సందర్భంగా షేక్ ముస్తాక్ ను శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి అభినందించారు . మానవతా దృక్పథంతో వరద బాధితులను ఆదుకునేందుకు అందరూ ఒక బాధ్యతగా గుర్తించి తమకు తోచిన సాయాన్ని అందించాలని, వరద బాధితులకు సహాయ సహకారాలు అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

మాజీ సి.ఏం. కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వై.భాస్కర్ రెడ్డి

కూకట్ పల్లి,సెప్టెంబర్13 (వార్తా ప్రభ):మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాడు, తెలంగాణ రాష్ట్ర ఓసీ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రబొడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయనను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో నత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని కోరుకుంటున్నాం అని తెలిపారు.

సేవా కార్యక్రమాలలో యువత ముందుండాలి

- బి.ఆర్.ఎస్.నేత రవీంద్రర్ యాదవ్ కు

తెలంగాణ గవర్నర్ ప్రశంస

శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 13 (వార్తాప్రభ):తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శేరిలింగంపల్లి భారాస సీనియర్ నేత,తెలంగాణ సోషియో కల్చరల్ అకాడమీ ఛైర్మన్,తెలంగాణ యూత్ ఐకాన్ అవార్డు గ్రహిత రవీందర్ యాదవ్ ను ప్రశంసించారు.తెలంగాణ సోషియా కల్చరల్ అకాడమీ తరుపున ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను గవర్నర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా భవిష్యత్ లో నిర్వహించబోయే సేవా కార్యక్రమాలకు తాను కూడా పాల్గొంటానని రవీందర్ యాదవ్ కు హామీ ఇచ్చారు. శుక్రవారం సోమాజిగూడలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.పేద వారికి తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గవర్నర్ కు వివరించారు. గవర్నర్ సైతం ఆసక్తిగా సేవా కార్యక్రమాలను, పేదలకు చేస్తున్న మంచిని అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలను మరింత ఎక్కువగా నిర్వహించాలని రవీందర్ యాదవ్ కు సూచించారు. సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని,వారికి రవీందర్ యాదవ్ ఆదర్శంగా నిలుస్తున్నారంటూ కితాబిచ్చారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలనే ఆసక్తి తనకు సైతం ఉంటుందన్నారు.రవీందర్ యాదవ్ కు మంచి భవిష్యత్ ఉందని ఈ సందర్భంగా వెల్లడించారు.

క్షేత్రస్థాయిలో బలోపేతమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు

- బుడమేరు పటిష్ఠతకు కేంద్రం హామీ.
- మైలవరం నియోజకవర్గ బీజేపీ కన్వీనర్

నూతులపాటి బాలకోటేశ్వరరావు

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి):– క్షేత్రస్థాయిలో బీజేపీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బీజేపీ మైలవరం నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి బాల కోటేశ్వరరావు అన్నారు. కొండపల్లిలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయానికి బీజేపీ తమ వంతు పాత్ర పోషించిందని, బీజేపీ ఓటు బ్యాంక్ రాష్ట్రంలో గణనీయంగా పెరిగిందన్నారు. అందులో భాగంగానే రెండు ఎంపీ సీట్లు, ఎనిమిది ఎమ్మెల్యే సీట్లు గెలుచుకున్నామని చెప్పారు. పార్టీ మరింత బలోపేతం దిశగా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించామని గతంలో కంటే ఈసారి రెట్టింపు సభ్యత్వాల నమోదే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. నామమాత్రం కాకుండా నిజాయతీగా పార్టీ సిద్ధాంతాలు నచ్చి కోరిన వారికి మాత్రమే సభ్యత్వం ఇస్తామన్నారు. బుడమేరు వరద బాధితులకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి కేంద్ర మంత్రుల పర్యటన సందర్భంగా పూర్తి వివరాలు అందించారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ లు కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు అందజేశారని తప్పకుండా కేంద్ర ప్రభుత్వం ఆదుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బుడమేరు కాలువ పటిష్టతకు కూడా నివేదిక తయారు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి ప్రక్షాళన జరిపి భవిష్యత్ లో మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బుడుమేరు కట్ట పటిష్టం చేస్తామన్నారు. అనంతరం దాము భవాని, వల్లెం కృష్ణకుమారి, కల్పనలకు బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు చల్లా ఆంజనేయులు, మండల అధ్యక్షుడు పయ్యావుల రాము, మారాసు కృష్ణమోహన్, రాజేంద్ర, తమ్మినేని మాధురి, పిచ్చిగోళ్ల కీర్తి, ఎన్.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మృతి భారత కమ్యూనిటి పార్టీకి తీరని లోటు

శేరిలింగంవల్లి,సెప్టెంబర్ 13 (వార్తాప్రభ):సిపిఐ(ఎం) శేరిలింగంపల్లి జోన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం చందానగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ (ఎం) శేరిలింగంపల్లి జోన్ సెక్రెటరీ సి. శోభన్ మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం తమను తీవ్రంగా కలిచి వేసిందని అన్నారు..ఆయన మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని అన్నారు. విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి వరకు ప్రజల తరుపున నిలబడి ఉద్యమాలు చేశాడని అన్నారు.ఎన్ని కష్టాలు వచ్చినా ఎర్రజెండాను వీడకుండా చివరి కంటూ నిలబడిన గొప్ప త్యాగమూర్తి అని అన్నారు.. పార్లమెంట్ లో ప్రజా సమస్యలు లేవ నెత్తి ప్రజా వాణి వినిపించిన మహా నేత అని కొనియాడారు. కమ్యూనిస్టులే కాకుండా మిగిలిన పార్టీల నాయకులు కూడా సైద్ధాంతిక విభేదాలు ఉన్నా కూడా కామ్రేడ్ సీతారామ్ ఏచూరి తో సత్సంబంధాలు కొనసాగించారని తెలిపారు . సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలందరినీ ఐక్యం చేయడం కోసం తన జీవితమంతా పోరాడారని అన్నారు.ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం జోన్ కమిటీ సభ్యులు వి.మాణిక్య%శీ%,కె కృష్ణ, మధుసూదన్ రావు,శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు పి.అమృత్ గౌడ్,లక్ష్మి నారాయణ,శ్రీనివాస్ ప్రణయ్, ప్రజా సంఘాల నాయకులు గరికపాటి రవి,సంతోష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ వక్ఫ్ బోర్డు సభ్యులు మహమ్మద్ ఇక్బాల్ బాషా కన్నుమూత

గుడివాడ : సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి) స్థానిక మైనార్టీ పెద్దలు, వక్ఫ్ బోర్డు మాజీ సభ్యులు, గుడివాడ షాదీ ఖానా కమిటీ అధ్యక్షులు, గౌసుల్ వర ముస్లిం కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఇక్బాల్ బాషా (65) మృతి చెందారు. మైనార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా ఉండడమే కాక గుడివాడ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ వన్ ఉపాధ్యక్షుడిగా ఆయన బాధ్యతలు నిర్వహించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో చికిత్సలు చేయించుకుంటున్న ఆయన గుడివాడ పెద్దవీధిలోని ఆయన స్వగృహంలో గురువారం అర్ధరాత్రి మరణించారు. మైనార్టీ ప్రముఖుడైన ఆయన కుమారుడు మహమ్మద్ ఖాసిం (అబూ) గుడివాడ రాజకీయాలకు సుపరిచితుడు. ఈ క్రమంలో ఇక్బాల్ బాషా భౌతిక కాయానికి గుడివాడ లోని మైనార్టీ సంఘాల పెద్దలు, పలు రాజకీయ పార్టీల నేతలు మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంక్ మాజీ ఛైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జీ), మాజీ కౌన్సిలర్ లింగం ప్రసాద్, నవభారత్ ఖాదీ స్టోర్స్ ప్రొప్రయిటర్ సయ్యద్ గఫార్, పాలడుగు నానారావు, మాజీ కౌన్సిలర్ షేక్ ఇబ్రహీం మరియు ప్రముఖ సంఘ సేవకులు అబ్దుల్ వహీద్ తదితరులు నివాళులర్పిస్తూ, కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేసారు. శుక్రవారం మధ్యాహ్న ప్రార్థనల అనంతరం ఇక్బాల్ భాషా అంతిమ కార్యక్రమాలు గుల్జార్ చౌక్ మసీదు ప్రాంగణంలో జరిగాయనీ కుటుంబ సభ్యులు తెలిపారు.

వరద బాధితులకు సేవా సంస్థల ఆపన్నహస్తం..!

గుడివాడ సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి): నియోజకవర్గ పరిధిలోని నందివాడ (మం॥) పెదలింగాల గ్రామంలో వరద బాధితుల సహాయార్థం గుడివాడ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులైన విశ్రాంత ఉపాధ్యాయులు కొల్లి సుభాష్ చంద్రబోస్ –ఉదయ భాస్కరమ్మ గార్ల చేత గ్రామస్తుల అందరికీ శుక్రవారం ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనము, రాత్రి భోజనము దాతల యొక్క విరాళముతో ఏర్పాటు చేశారు. నవోదయ పబ్లిక్స్కూల్ ప్రవేశ పరీక్షల్లో విద్యార్థులను ప్రతి సంవత్సరము ముగ్గురూ లేదా నలుగురు విద్యార్థులకు నవోదయ స్కూల్ నందు సీట్లు వచ్చే విధంగా తర్ఫీదు ఇచ్చేవారు.. ఈ క్రమంలో వీరిని నవోదయ బోసు గారు అని పిలిచేవారు.. గ్రామస్తులు యొక్క బాధలు చూసి దాతలు 25000వేల రూపాయలు విరాళంగా ఇచ్చి అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ ఉపాధ్యక్షులు దండమూడి సీతారామస్వామి, చైర్మన్ పిన్నమనేని వేణుగోపాల్ రావు, కార్యవర్గ సభ్యులు బచ్చు రాధాకృష్ణ లు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించగా, గ్రామస్తులు తాతినేని మురళీకృష్ణ, కలపాల వీరభద్ర రావు, కగ్గా రామారావు, గండికోట నరసింహారావు, కుంటం రాజు తదితరులు పాల్గొని ఈ అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేసారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చే ఎడల మానవతా సంస్థ వారి సహకారంతో ఈ కార్యక్రమాలు చేపడుతుందని కార్యదర్శి నందమూరి పద్మజ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు.

రైతులకు నష్టపరిహారం అందేలా అధికారులతో మాట్లాడతాం-ఎంపీపీ

– గడ్డమణుగు లో దెబ్బ తిన్న పంట పొలాలను పరిశీలించిన లక్ష్మీ తిరుపతమ్మ

జి.కొండూరు: సెప్టెంబర్ 13 (వార్తాప్రభ):ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతిని ఆర్థికంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా అధికారులతో మాట్లాడతామని స్థానిక ఎంపీపీ వేముల కొండ లక్ష్మీ తిరుపతమ్మ అన్నారు. మండలంలోని గడ్డమణుగు గ్రామంలో జగనన్న కాలనీకి వెళ్ళు రోడ్డు,దెబ్బతిన్న పంట పొలాలను అలాగే గ్రామంలో వరద ముంపుకు గురైన ఇళ్లను గ్రామ సర్పంచ్ ప్రత్తిపాటి రవీంద్ర కుమార్ తో కలిసి లక్ష్మి తిరుపతమ్మ పరిశీలించారు. జగనన్న కాలనీ రోడ్లను అభివృద్ధి చేస్తామని, పంట నష్టాన్ని గుర్తించి నష్టపరిహారం విషయమై సంబంధిత అధికారులతో మాట్లాడతానని ఎంపీపీ రైతులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జమ్ముల హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి టిడిపి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది-ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

కంచికచర్ల సెప్టెంబర్ 13 వార్తా ప్రభ ప్రతినిధి కంచికచర్ల మండల పరిధి లోని గొట్టుముక్కల గ్రామానికి చెందిన గాలి సత్యనారాయణ ఇటీవల వరదలలో చిక్కుకొని మృతి చెందగా శుక్రవారం నందిగామ పార్టీ కార్యాలయంలో ఐదు లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ మృతి చెందిన గాలి సత్యనారాయణ కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో నందిగామ ఆర్డీవో ఏ రవీంద్రరావు రెవెన్యూ అధికారులు, టిడిపిమండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు గొట్టుముక్కల గ్రామ సర్పంచ్ తుల్లిమల్లి రాజకుమార్ ఉప సర్పంచ్ గోగినేని అమర్నాథ్, బండి వెంకట్రావు గొర్రెపాటి జాషువా, నెట్టెం ప్రభాకర్,బండ్లమూడి రాజకుమార్ ,తదితర దేశం నాయకులుపాల్గొన్నారు.

చిన నందిగామ లో వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

జి.కొండూరు: సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి)మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు జి.కొండూరు మండలంలోని చిన నందిగామ గ్రామంలో గ్రామ టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో గ్రామంలో వైట్ రేషన్ కార్డు ఉన్న వినియోగ దారులందరికీ వరద బాధితుల సహాయార్థం శుక్రవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యంతో పాటు ఒక కిలో కంది పప్పు, ఒక కిలో పామ్ ఆయిల్,ఒక కిలో చక్కెర (పంచదార),2 కిలోల బంగాళదుంపల తో కూడిన కిట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మన్నం వెంకట్ చౌదరి, గ్రామ సర్పంచ్ దనేకుల శ్రీకాంత్,బూత్ కన్వీనర్ కోయ పాపారావు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జడ్పీ ఇన్చార్జ్ సీఈవోగా పాఠంశెట్టి బాధ్యతలు స్వీకరణ

కాకినాడ,సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ ఇంచార్జ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా (సీఇఓ) పాఠంశెట్టి నారాయణమూర్తి బాధ్యతలు స్వీకరించారు. నారాయణమూర్తి కాకినాడ డివిజనల్ డిఎల్డిఓ విధులు నిర్వహిస్తూ ఇన్చార్జ్ సీఈవోగా అదనపు బాధ్యతలు తీసుకున్నారు. ఇంతవరకు సీఈఓగా పనిచేసిన ఏ శ్రీరామచంద్రమూర్తి ఎన్నికల నిర్వహణ విధుల్లో భాగంగా కాకినాడకు వచ్చారు. తిరిగి తన మాతృశాఖ రెవెన్యూలో జిఏడీకి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలందాయి. సీఈవోగా బాధ్యతలు చేపట్టిన నారాయణమూర్తి జిల్లా పరిషత్ చైర్మన్ వి వేణు గోపాలరావుని జడ్పీలోని ఆయన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు.

సీతారాం ఏచూరి మృతి పట్ల 'చింతలూరు' సంతాపం

గుడివాడ :సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి) సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల గుడివాడ పట్టణ ఏఐయుటిసి ప్రధాన కార్యదర్శి చింతలూరు సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో సంతాపం వెలిబుచ్చారు. దేశ రాజకీయాల్లో మంచి వ్యక్తిని ఆయన అభివర్ణించారు.. కమ్యూనిస్టు పార్టీకి దేశానికి దేశానికి ప్రజలకు ఏచూరి గారి మృతి చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య కార్యకర్తగా కమ్యూనిస్టు కమ్యూనిస్టు లెటర్ గా మంచి గుర్తింపు పొంది, 2005 నుంచి 2017 వరకు రాజ్యసభలో ఏచూరి అత్యుత్తమ పార్లమెంటేరియన్ – రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ జెప్పే మాట ఇది.. కడకు సిపిఎం లో నిబంధన వ్యక్తిగా కొనసాగారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలకు తన జీవితాన్ని అంకితం చేసిన మహాయోధుడు సీతారం ఏచూరి అని కొనియాడారు. ఆయన ఒక కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంధానం.. ప్రగాఢ సానుభూతి తెలిపిన వారిలో గొడ్డపాటి ప్రకాష్, దుంపల నరసింహారావు, కె. సురేష్ తదితరులు సంతాపం తెలిపిన వారీ లో ఉన్నారు.

శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో 7వ రోజుకు చేరుకున్న గణపతి నవరాత్ర మహోత్సవాలు..

శ్రీ నాట్య గణపతి అలంకారంలో దర్శనమిచ్చిన స్వామివారు..

రేపు దేవాలయంలో లక్ష్మీ గణపతి హోమ పూజలు..

గుడివాడ సెప్టెంబర్ 13 (వార్తా ప్రభ ప్రతినిధి): స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న గణపతి నవరాత్రి మహోత్సవాలు 7వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం శ్రీ నాట్య గణపతి అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల 8వ రోజు శనివారం శ్రీ లక్ష్మీ గణపతి అలంకారంలో స్వామి వారి భక్తులకు దర్శనమిస్తారని దేవస్థానం చైర్మన్ సాయన రాజేష్ తెలియజేశారు. ఉత్సవంలో భాగంగా శనివారం శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. అలాగే టీడీపీ మాజీ కౌన్సిలర్ పొట్లూరి వెంకట కృష్ణారావు స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. వినోద కార్యక్రమాల్లో భాగంగా గురువారం సాయంత్రం శ్రీమతి జ్యోతి సారధ్యంలో కూచిపూడి భరతనాట్యం సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు పంచుమర్తి శ్రీనివాసరావు తెలిపారు. దేవస్థాన కమిటీ కమిటీ సభ్యులు శలంకాయల లీలా కుమారి, లోయ వాసు, వికృతి పోతురాజు, ఎరికపాటి సుశీల, వీరమాచినేని శైలజ, దేవస్థానం ఈ.ఓ ప్రసాద్ దేవస్థానంలో ఉత్సవాలను పర్యవేక్షిస్తున్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188